ప్రజాశక్తి

మంగళవారం 9 సెప్టెంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ట్రంకురోడ్డు @ 100 అడుగులు

- గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు
- టిడిఆర్ బాండ్లు కోరితే పరిహారం నాలుగు రెట్లు ఇచ్చే అవకాశం
- వ్యాపారులు అంగీకరించకుంటే.. భూసేకరణ ద్వారా ముందుకు..



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ట్రంక్ రోడ్డు విస్తరణపై హైకోర్టులో ఒంగోలు కార్పోరేషన్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. రోడ్డు విస్తరణకు వ్యతిరేకంగా కొందరు వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు సోమవారం నాడు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పులో రోడ్డు విస్తరణ మాస్టర్‌ప్లాన్‌లో ఉన్న మేరకు 100 అడుగులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ తీర్పు వ్యాపారులకు ఇబ్బందిగానే భావిస్తున్నారు. వ్యాపారులు అంగీకరిస్తే.. మున్సిపల్ కార్పొరేషన్ జారీ చేసే టిడిఆర్ బాండ్ల ప్రకారం పరిహారం నాలుగు రెట్లు ఇస్తారు. వ్యాపారులు అంగీకరించకుంటే భూసేకరణ ద్వారా అధికారులు ముందుకెళతారు. ట్రంకురోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పలుమార్లు వ్యాపారులతో సమావేశాలు నిర్వహించారు. రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. దుకాణాలు పూర్తిగా కోల్పోయిన వారికి పాతమార్కెట్ సెంటర్‌లో మున్సిపల్ స్థలంలో తిరిగి కాంప్లెక్సు కట్టించి దుకాణాలు కేటాయిస్తామని స్పష్టంగా చెప్పారు. అందుకు వ్యాపారులు ఒకవైపు అంగీకరిస్తూనే మరోవైపు కోర్టును ఆశ్రయించారు. 100 అడుగుల విస్తరణ నోటీసులను ఆధారంగా తీసుకొని కోర్టులో కేసు వేశారు. మున్సిపాలిటీ కూడా అందుకు ఏఏ చర్యలు చేపడుతుందనేదీ నివేదించారు. టిడిఆర్ బాండ్లు ఇస్తున్నట్లు కోర్టుకు విన్నవించారు. ఇరు వాదనలు విన్న హైకోర్టు తీర్పు ఇచ్చింది. 100 అడుగులకు విస్తరించేందుకు అనుమతి ఇచ్చింది. వాస్తవానికి వ్యాపారులతో ఎమ్మెల్యే జనార్ధన్ జరిపిన పలుదపాల చర్చల్లోనూ విస్తరణపై ఓ నిర్ణయానికి వచ్చారు. వ్యాపారులు 70 అడుగులకు ▶ 2లో

ఆక్వా రైతుల సమస్యలపై ఐక్య ఉద్యమం

- మద్దతు ధర లభించే వరకు కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పించాలి..
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆక్వా రైతులు ఐక్యంగా ఉద్యమం చేపడితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రైతు సంఘం నేతలు ప్రకటించారు. సోమవారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో 'రొయ్యల ఎగుమతులపై అమెరికా ఆంక్షలు – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత –ప్రత్యామ్నాయ మార్గాలు'పై ఆక్వా రైతుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుందేరు రొయ్య రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తేళ్ళ రామయ్య, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుందేరు రొయ్య రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామయ్య మాట్లా డుతూ రొయ్యల పెంపకానికి సంబంధించి ఫీడ్, సీడ్, కెమికల్స్ ధరలను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు.

వి.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలోని గర్భిణీలకు, బాలలకు పౌష్టికాహారంగా సబ్సిడీ ధరలకు రొయ్యలు అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చైనా 90 శాతం రొయ్యలు స్వదేశంలోనే వినియోగిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం నాబార్డ్ ద్వారా రైతులకు రుణాలు ఇవ్వాలని, ప్రభుత్వం మద్దతు ధర కల్పించేలా చర్యలు చేపట్టాలని, మద్దతు ధర లభించే వరకు కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పించాలి, విద్యుత్ రాయితీ అమలు, మేత, మందులు, సీడ్ వంటివి సబ్సిడీ ధరలకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి రైతులు ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తేవాలని సూచించారు. రొయ్యల ఉత్పత్తిలో సింహభాగం ప్రకాశం జిల్లాదేనన్నారు. ఆక్వా రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 11న రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రితో రాయబారం నడపనున్నట్లు తెలిపారు. 16, 17 తేదీల్లో కేంద్ర మంత్రితో సమస్యలపై చర్చించనున్నట్లు ప్రకటించారు. రైతు సంఘం ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ చెరువులకు ప్రభుత్వం నీటి సరఫరా చేపట్టాలన్నారు. రొయ్యల రైతులకు మద్దతు ధర అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కారుమూడి ప్రభాకరరావు, కొక్కలగడ్డ వెంకటేశ్వర్లు, కామని సుబ్బారావు ▶ 2లో

నేడు సీతారాం ఏచూరి వర్ధంతి సభ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు సుందరయ్య భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 'వర్తమాన రాజకీయ పరిస్థితులు–సిపిఎం వైఖరి' అంశంపై సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి ముఖ్య వక్తగా హాజరువుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, అభ్యుదయ వాదులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

స్వల్ప రుసుములతో మళ్లీ పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రైతులు అదనంగా పండించిన పొగాకును స్వల్ప రుసుములతో సోమవారం నుంచీ తిరిగి కొనుగోళ్లు చేపట్టారు. అధికారిక వేలం ముగిసిన ఆరు వేలం కేంద్రాల్లోనూ తిరిగి మళ్లీ పొగాకు కొనుగోళ్లు మొదలయ్యాయి. ఇప్పటివరకూ అన్ని వేలం కేంద్రాల్లో 95 మిలియన్ కిలోల పొగాకును కొనుగోళ్లు చేశారు. ఇంకా 63 మిలియన్లు మిగిలే ఉంది. సగటు ధర రూ.236 ఉంది. ఇందులో ఆరు కేంద్రాల్లో అధికారిక కొనుగోళ్లు ముగిశాయి. అధికారికంగా అనుమతించిన పొగాకును మాత్రం యథాతథంగా కొనుగోలు చేస్తారు. రైతు అనుమతికి మించి పండించిన పొగాకుకు స్వల్పంగా రుసుములు చెల్లించాల్సి ఉంది. అమ్మకాలపై 6 శాతం సర్వీసు ఛార్జీతో పాటు కిలోకు ఒక శాతం పెనాల్టీ విధిస్తారు. 10 శాతం వరకూ పెనాల్టీ ▶ 2లో

మార్కాపురం మెడికల్ కళాశాలనూ పీపీపీ పద్ధతిలో నిర్మిస్తాం..

- 2026-27లో మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభిస్తాం..
- మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి



మెడికల్ కళాశాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-మార్కాపురం

'మార్కాపురంలోని మెడికల్ కళాశాల 18.8 శాతం పనులు మాత్రమే పూర్త య్యాయి.. వైసిపి నేతలు మాత్రం 80 శాతం పూర్తి చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు.. పిపిపి పద్ధతి ద్వారా మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి చేస్తాం. అందులో మార్కాపురం మెడికల్ కళాశాల కూడా ఉంది' అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు.

మార్కాపురం ప్రాంతంలోని ప్రభు త్వ మెడికల్ కళాశాల నిర్మాణ సము దాయాన్ని మంత్రి స్వామి సోమవారం సాయంత్రం సందర్శించారు. అక్కడ జరిగిన పనులను, ఖర్చు చేసిన నిధులను అధికారుల ద్వారా తెలుసు కున్నారు. అనంతరం మంత్రి స్వామి విలేకరులతో మాట్లాడారు. వచ్చే 2026–27లో మార్కాపురం మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణ ప్రారం భిస్తామని చెప్పారు. మార్కాపురంతో పాటు మదనపల్లి, పులివెందులలో కూడా తరగతులు ప్రారంభమవుతాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని మాత్రం గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే జాతికి అంకితం చేయడం ▶ 2లో

బాపట్ల జిల్లాలో 11న డిసిఎం పవన్ పర్యటన

- సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను నాటనున్న ఉప ముఖ్యమంత్రి
- కలెక్టర్ వెంకటమురళి



మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఈ నెల 11న బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. మడ అడవుల అభివద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నాటుతారని కలెక్టర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. మంత్రి పర్యటన సజావుగా సాగడానికి సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకుడు కావడంతో ప్రజలు అత్యధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. భద్రత ఏర్పాట్లు చూసుకోవాలని ఎస్పీకి సూచించారు. అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా ▶ 2లో

ఆక్వా రైతుల సమస్యలపై ఐక్య ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

తదితరులు మాట్లాడుతూ రొయ్యల సాగులో మందులు, ఫీడ్, సీడ్ ధరలు రోజు రోజుకు పెరిగి పోతుంటే.. రొయ్యల రేటు మాత్రం నిన్న ఉన్న రేటు ఈ రోజు అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కౌంట్ ప్రకారం ముందుగా కుదుర్చుకున్న రేటు కూడా అమలు చేయక, రేటు తగ్గించి ఇస్తున్నారని, కొన్ని సందర్భాల్లో రొయ్యలు వెలికి తీసిన తరువాత తిరస్కరించిన సందర్భాలు ఉన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జయంతిబాబు మాట్లాడుతూ రైతులు ఐక్యంగా ఉద్యమం చేపడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమస్యల పరిష్కారానికి ఆక్వా రైతాంగం, రైతుసంఘాలు, ఇతర రైతుల సహకారంతో ఐక్యంగా రాజకీయాలకు అతీతంగా కదిలి ఉద్యమించాలన్నారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.శ్రీకాంత్, ఆక్వా రైతులు చుంచు మల్లికార్జునరావు, ఘట్టమనేని అశోక్, చాపల సాంబయ్య, ముప్పా కోటేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రంకురోడ్డు @ 100 అడుగులు..

(మొదటిపేజీ తరువాయి)

విస్తరణకు అంగీకరించగా మధ్యే మార్గంగా 80 అడుగులు విస్తరించేందుకు ఎమ్మెల్యే కూడా ఓ అవగాహనకు వచ్చారు. దానిపై తుది నిర్ణయం తీసుకునేలోపే కోర్టుకు వెళ్లడం, తీర్పురావడం వంటివి చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు కోర్టు తీర్పు ప్రకారం ముందుకు పోతే పాతమార్కెట్‌లో దుకాణాలు కూడా ప్రశ్నార్ధకంగా మారనుంది. ఎందుకంటే కోర్టు తీర్పులో దుకాణాల వ్యవహారం రాలేదు. పరిహారమే చర్చకు వచ్చింది.

మార్కాపురం మెడికల్ కళాశాలనూ

పీపీపీ పద్ధతిలో నిర్మిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

సిగ్గు చేటన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు తథ్యమన్నారు. మంత్రి స్వామి వెంట మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, మాజీ కౌన్సిలర్ కొప్పుల శ్రీనివాసులు, పలువురు టిడిపి నాయకులు, వైద్యారోగ్య శాఖ అధికారులు ఉన్నారు.

మళ్లీ పొగాకు కొనుగోళ్లు

(మొదటిపేజీ తరువాయి)

లేదు. సర్వీసు ఛార్జీలుంటాయి. 10 శాతం మించి పండించిన రైతులకు కిలోకు ఒక రూపాయి పెనాల్టీతో పాటు సర్వీసు ఛార్జీలు పడతాయి. మొత్తం పంట కొనుగోళు చేయడానికి మరో రెండు నెలలు పట్టేలా కనిపిస్తోంది. మళ్లీ ఈ ఏడాది పంటకు అనుమతి ఇచ్చారు. బ్యారన్‌కు 35 క్వింటాళ్లు అనుమతి ఇచ్చారు. వచ్చే నెల నుంచీ మళ్లీ పొగాకు నాట్లు కూడా మొదలు కానున్నాయి.

'ఆంధ్ర ఎడ్యుకేషన్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐవో) ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగంలోని సవాళ్లను అధ్యయనం చేసి పరిష్కరించడానికి ఆంధ్ర ఎడ్యుకేషన్ మూవ్‌మెంట్ అనే మహా ఉద్యమాన్ని ప్రకటించింది. ఈ ఉద్యమం నెల 30వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ క్రమంలో యర్రగొండపాలెం ఉమర్ బిన్ ఖత్తాబ్ మసీదు వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. అనంతరం ఎంఈవో అంజనేయులును కలిసి విద్యా రంగంలోని సమస్యలపై మెమొరాండం అందించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐవో ఆంధ్రప్రదేశ్ మీడియా సెక్రటరీ అబ్దుర్ రఖీబ్, పట్టణ అధ్యక్షుడు రియాజ్, పట్టణ కార్యదర్శి సఫియుల్లా, సభ్యులు నాసర్, ఇర్ఫాన్, అరాఫత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీను మాస్టర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



శ్రీను మాస్టార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

మండలంలోని చిన్నదోర్నాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మండ్లా శ్రీనివాసులు (శ్రీను మస్టార్)ను ఘనంగా సత్కరించారు. గురు పూజోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా ఆ పాఠశాలలో సోమవారం ఈ మేరకు ఆ పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ మాదిరిగా సేవా భావం కలిగిన మండ్లా శ్రీనివాసులు మరెన్నో ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు.



విద్యార్థులకు స్కాలర్ షిప్ మెటీరియల్ అందజేస్తున్న దాత పిచ్చయ్య, ఉపాధ్యాయులు

మెరిట్ స్కాలర్ షిప్ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష రాయడానికి అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ బాషా ద్వారా సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలల్లో పాల్గొని విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. దాత పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని, క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యార్థులు ముందుకు సాగాలని, పాఠశాల స్థాయి నుంచి ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలల్లో పాల్గొనాలని పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నారాయణ, లక్ష్మయ్య, లీలావతి, అరుణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని దాత పిచ్చయ్యను అభినందించారు.

చెన్నకేశవుని హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. దేవదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షకులు సిహెచ్ వేణుగోపాలరావు ఈ లెక్కింపును పర్యవేక్షించారు. గడిచిన నాలుగు మాసాల 16 రోజులకు గాను రూ.12,45,666 ఆదాయం లభించింది. గతంలో కంటే హుండీ ఆదాయం రూ.2,36,869 పెరిగింది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో రాజ్యలక్ష్మి సేవా సంఘం, భక్త మహిళా సమాజం సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

11న పవన్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సముద్ర తీరం వెంట చెత్త, సీసా పెంకులు లేకుండా శుభ్రం చేయాలన్నారు. హెలి ప్యాడ్ వద్ద ప్రోటోకాల్ పక్కాగా అమలు చేయాలన్నారు. స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ శాఖ, డ్వామా శాఖల ద్వారా చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అన్నదాత పోరును జయప్రదం చేయండి

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎరువులు బ్లాక్ మార్కెట్ పై మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాత పోరును విజయవంతం చేయాలని మాజీమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు.తన క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత పోరు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాజీ మంత్రి సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎరువులను బ్లాక్ మార్కెట్ తరలించి రైతులను ఇబ్బంది చేస్తుందని వివరించారు. రైతులు ఎరువులు లేక అవస్థలు పడుతూ క్యూ లైన్‌లో నిలబడుతున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎరువులు కొరత లేదన్నారు. తెలుగుదేశం



సిఎస్‌పురంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

పార్టీ కోటను అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎరువులు కొరత కూడా మొదలైనట్లు తెలిపారు. ఒంగోలు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నదాత పోరుబాట కార్యక్రమంలో కొండపి నియోజక వర్గంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, షేక్ సుల్తాన్, యనమల మాధవి, రావూరి ప్రభావతి, ఎస్‌కె.కరీం, షేక్‌పటేల్, కొల్లూరి సాయి, కోటి, బెజవాడ వెంకటేశ్వర్లు, సుదర్శి వెంకట్రావు, చుక్క కిరణ్‌కుమార్, షేక్‌నౌషాద్ పాల్గొన్నారు.

సిఎస్పురం రూరల్ : యూరియా కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న అన్నదాతలకు అండగా వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైఎస్‌ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మిరికేల గురవయ్య కోరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో రైతు పోరుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పోరు కార్యక్రమంలో భాగంగా కనిగిరి ఆర్‌డిఒ కార్యాలయంలో అర్జీ అందజేస్తున్నట్లు తెలిపారు. అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ గౌస్, మన్నేపల్లి పెద్దన్న, పులి రామిరెడ్డి, బోయిన లక్ష్మయ్య, బక్క జోసెఫ్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : కనిగిరిలో మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిసి జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి కోరారు. వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. యూరియా, ఇతర ఎరువుల సరఫరాలో ప్రభుత్వం విఫలమైందన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి- సిఎస్పురం రూరల్

సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి లేని లోటు తీర్చలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జివి. కొండారెడ్డి అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి పనిచేశారన్నారు. ఏచూరి ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పేదల సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, వెలిగండ్ల నాయకుడు రాయల మాలకొండయ్య, సిఎస్‌పురం మండల నాయకులు ఎస్.తిరుపతి రెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, ఎం.రత్నారెడ్డి, బక్క జేసురత్నం తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - పామూరు : పామూరు పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం సభ్యులు పంచాయతీ కార్యదర్శి అరవింద్ రెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌస్ బాషా మాట్లాడుతూ పట్టణంలోని ఇరువురు రోడ్డులో రేషన్ దుకాణం వద్ద నుంచి చల్లా వెంకటేశ్వర్లు ఇంటి వరకూ చిల్లచెట్లు తొలగించాలన్నారు. సురా పాపిరెడ్డి కాలనీలో మురుగు కాలువలను శుభ్రం చేయాలన్నారు. మురుగు కాలువల్లో దోమలు వ్యాప్తి చెందటంతో ప్రజలు దోమ కాటుకు తట్టుకోలేక పోతున్నామన్నారు. దోమల నివారణకు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో చలా వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, షమీ, ధనలక్ష్మి, ఖాదర్ ఉనీషా పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి : ఐద్వా

ప్రజాశక్తి-పామూరు

పెరిగిన నిత్యావసరాల ధరలను నియంత్రించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో తహశీల్దారు వాసుదేవరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఐద్వా ఆధ్వర్యంలో ప్రజలు నుంచి సంతకాల సేకరించి తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమీ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు, దీంతో, పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిత్యావసరాల ధరలను నియంత్రించేదానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పామూరు పట్టణ కార్యదర్శి కె. ధనలక్ష్మి అధ్యక్షురాలు ఎస్‌కె. మస్తానమ్మ నాయకులు ఎస్‌డి. ఖాదరున్నీసా ఎస్‌డి. రమీజ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఐద్వా నాయకులు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు అవసరమైన ప్లేట్లను అందజేశారు. దాత అమరా వెంకట సుబ్బారావు రూ.2,500 విలువైన ప్లేట్లు ఇన్‌చార్జి హెచ్ ఎం సున్నసు కష్టవేణి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త శమ్యూల్ ,ఉపాధ్యాయులు కడవకుదురు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని విప్పగుంట, పెద్ద వెంకన్నపాలెం, ఉప్పుదిన్నె రావులకొల్లు, పాఠశాలలో డాక్టర్ అనీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్లోరోసిస్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ఫ్లోరోసిస్‌పై సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. అందులో భాగంగా మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఫ్లోరోసిస్ సర్వేను వైద్య సిబ్బంది నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పివి.మల్లికార్జున, రవి కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

తాగునీటి సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ : గ్రామీణ నీటి సరఫరా విభాగం ఒంగోలు డివిజన్ కార్యపాలక ఇంజినీరు బివి.నాగేశ్వరరావు శింగరాయకొండ గ్రామీణ నీటి సరఫరా కార్యాలయం లో తాగునీటి సమస్యలు మరియు పురోగతిలో ఉన్న పనుల గురించి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉపకార్యపాలక ఇంజినీరు వి.వేణుగోపాలరావు, కొండపి నియోజక వర్గంలోని ఆరు మండలాల సహాయక ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తాగునీటి సమస్యలపై గ్రామ సర్పంచులతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు రమేష్‌బాబు, పి.కిషోర్‌బాబు, ఎస్.మహేంద్ర, ఎంజె.పాల్‌రాజ్, యుజైపాల్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-కొత్తపట్నం : మండల పరిధిలోని ఈతముక్కల హైస్కూల్ హెచ్‌ఎం చెంచుపున్నయ్య ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతలను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను తోపాటు, గురువులను గౌరవించటం మంచి సంప్రదాయమని తెలిపారు. అనంతరం గోలి శివయ్య, డాక్టర్ పి.రామాంజనేయులు, సరోజను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు చెన్నకేశవులు, శోభారాణి, వెంకారెడ్డి పాల్గొన్నారు.

సిఐటియు మండల కన్వీనర్‌గా ఆదినారాయణ

ప్రజాశక్తి-చీమకుర్తి

సిఐటియు మండల కన్వీనర్‌గా శీలం ఆదినారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక దాచూరి రామిరెడ్డి భవనంలో సిఐటియు 6వ మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా శీలం ఆదినారాయణ, కమిటీ సభ్యులుగా బొజ్జ వీరాంజనేయులు, పల్లాపల్లి ఆంజనేయులు, బొడ్డు ఓబులేసు, తాళ్లూరు శ్రీను, నుగ్గ శ్రీను, ఇట్ల నాగయ్య, పాటిబండ్ల పద్మ, పాలేటి ఏడుకొండలు, ఎం.మాధవి, విజయ, శారద, నాగమణి, రమాదేవి, పద్మశ్రీ, ఆంజనేయులు, వాలేశ్వరరావు, కనకరాజు, శంకర్, కోటేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహాసభ పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. గ్రానైట్ గనులలో ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, గ్రానైట్ కార్మికుల వేతనాలు పెంచాలని, స్కీం వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలని, కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ముఠా రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని తీర్మానాలను ఆమోదించారు.



శీలం ఆదినారాయణ



అన్నదానం చేస్తున్న స్నేహ హస్తం సభ్యులు

రోగులకు అన్నదానం

ప్రజాశక్తి-కనిగిరి : కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి సోమవారం ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ పేదలకు ఆహారం సమకూర్చడం చాలా ఆనందం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు శ్రీను, మీరా మొహిదీన్, మోహన్ కుమార్, గౌస్, కాసింపీరా, ఈర్ల విజయ్ పాల్గొన్నారు.


చేనేతలకు ఉచిత విద్యుత్ అమలు చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. గత రెండేళ్ళుగా జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సులలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూలు, రంగులు, రసాయనాలతోపాటు చేనేత ఉత్పత్తులపై విధించిన జిఎస్‌టిని వెంటనే ఎత్తివేయాలని, అలా కుదరని పక్షంలో జిఎస్టి రియంబర్స్‌మెంట్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఇంతవరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. అలాగే చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ ప్రభుత్వ కంట్రిబ్యూషన్ కింద రూ.5కోట్లు గత సంవత్సరం బడ్జెట్లో కేటాయించారని, ఈ సంవత్సరం బడ్జెట్లో కూడా కేటాయించి విడుదల చేయలేదని కోరారు. సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.1506 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఈ హామీలు అమలుకు నోచుకోకపోగా మరల ఈ సంవత్సరం ఆగస్టు 7న చేనేత కార్మికులకు రూ.25వేల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు, గొంతు కోటేశ్వరరావు, సంఘభక్తుని గోపాలస్వామి, కౌలు రైతు సంఘ జిల్లా నాయకులు గోళ్ళ నాగరాజు, సిఐటియు నాయకులు పప్పల మనోజ్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న చేనేత కార్మికులు



రోజా రమణి దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన వెల్లటూరు (ఎల్ఇ) పాఠశాల ఉపాధ్యాయిని ఓలేటి రోజా రమణి అభినందన సభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి దావులూరి లలిత కుమారి, మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి, బాలాజీ, ఎంఇఒ పులి లాజర్, నీలా దేవరాజు, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ ఇ విజయ్ బాబు, వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం కర్రా అరుణకుమారీ పాల్గొని రోజారమణి దంపతులకు దృశ్యాలవాలతో సత్కరించి అభినందించారు. రోజా రమణి విద్యాపరమైన కృషిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న సెయింట్ ఆన్స్ కాలేజి ప్రిన్సిపల్

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీకి అవార్డు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజికి కాకినాడ జెఎన్‌టియు ప్రత్యేక అవార్డు బహూకరించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. యూనివర్శిటీ 18వ ఫార్మేషన్ డే సందర్భంగా కాకినాడ జెఎన్‌టియు పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో 100 శాతం ఎలిజిబుల్ బ్రాంచిల్లో ఎన్‌బిఎ గుర్తింపు పొందిన సందర్భంగా తమ కాలేజీకి ప్రత్యేక అవార్డు బహూకరించారని ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. కాకినాడ జెఎన్‌టియు పరిధిలో 3 కళాశాలకు ఈ అవార్డు బహుకరించగా అందులో తమ కళాశాల ఒకటని అన్నారు. ఈ నెల 6న కాకినాడ జెఎన్‌టియు ఆవరణలో యూనివర్సిటి వైస్ చాన్సలర్ సిఎస్ఆర్‌కె ప్రసాద్ ఈ అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంకు డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



ఎంఇఒ చలపతిరావును సన్మానిస్తున్న దృశ్యం

ఎంఇఒకు ఘన సన్మానం

ప్రజాశక్తి - చుండూరు

గత రెండేళ్లుగా ఎంఇఒగా సేవలు అందించిన ఆర్ చలపతిరావును స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ఫ్యాప్టో మండల నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఆయన చుండూరుతోపాటు చేబ్రోలు, పొన్నూరు ఎంఈఓగా పనిచేస్తున్నారు. ఇటీవల స్కూల్ అసిస్టెంట్లకు ఎంఈఓలుగా పదోన్నతులు ఇవ్వడంతో చుండూరు ఎంఇఒగా సుదేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఆర్ చలపతిరావు చేబ్రోలు ఎంఈఓగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఫ్యాప్టో నాయకులు ఘనంగా సన్మానించారు. నూతన ఎంఈఓను, ఎంఈఓ2 ఎం సలోమాన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బి ఏడుకొండలు, ఎస్‌కె జిలాని, వై హరిపూర్ణ ప్రసాద్, ఎ బాలసుబ్రమణ్యం, రఫీఉల్లా, వినోద్ కుమార్, పిబివి రమేష్ బాబు, కె నాగేశ్వర ప్రసాద్, బివి సుబ్బారావు, సీతారామయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల రక్షణకు ఐక్య పోరాటం

ప్రజాశక్తి - రేపల్లె

ఆర్టీసీ కార్మికుల పరిరక్షణ కోసం ఐక్య పోరా టాలు చేయాల్సిన అవసరం ఉందని ఎస్‌డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యపరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ సోమవారం ఎన్నుకున్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) డిపో నూతన కార్యదర్శి ఎన్‌వి సాగర్, అధ్యక్షులు ఎస్ సురేష్, కోశాధికారి ఓఎన్ రావు, గౌరవ అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ ఎన్నికైనట్లు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సోమవారం లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి, ఎస్డబ్ల్యు ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుమార్, జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు యుగంధర్, గుంటూరు జిల్లా నాయకులు హరిప్రసాద్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీని కాపాడటం కోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత 20ఏళ్ల కాలంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ అనేక పోరాటాల నిర్వహిస్తుందని అన్నారు. ఇప్పుడు ఆర్టీసీలో ఉద్యోగుల హక్కులపై నిర్బంధం, ఎలక్ట్రికల్, ప్రైవేట్ అద్దె బస్సులు పెద్ద ఎత్తున రావడంతో ఆర్టీసీ ఉద్యోగుల భద్రత ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. విలువైన ఆర్టీసీ స్థలాలు ప్రైవేట్ పెద్దలకు అప్పజెప్పడానికి చూస్తున్నారని, ఉద్యోగుల హక్కులతో పాటు ఆర్టీసీ పరిరక్షణ కోసం ఎస్‌డబ్ల్యూఎఫ్ చేసే పోరాటాల్లో భాగస్వామి కావాలని కోరారు. ఎన్నికైన కమిటీలో చైర్మన్‌గా జిఎస్ ప్రసాద్, ప్రచార కార్యదర్శి వి నాంచారయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి బిబి రాణి, సహాయ కార్యదర్శి యు దుర్గారావు, సిఐటియు నాయకులు వై కిషోర్, కె రమేష్, డి అగస్టిన్ పాల్గొన్నారు.



డిఎంకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 5 నుండి 7వరకు పశ్చిమగోదావరి జిల్లా ద్వారకా తిరుమలలో యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025-26కు సంబంధించి జరిగిన 50వ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో చందలూరు విద్యార్థుల ప్రతిభ ఘనపరిచారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో చందలూరు పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 12 -14 బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన ఎ. లిఖిత ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా 2వ స్థానంలో ఎన్ శృతి విజయం సాధించింది. 10-11 బాలికల విభాగంలో కె హెప్సిబా 5వ స్థానం సాధించింది. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో మొదటి, 2వ స్థానం సాధించిన లిఖిత, శృతిలకు అక్టోబర్ నెలలో జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల హెచ్ఎం చందలూరు గిరిజ, పీడీలు కొండా ప్రతిమ, కె మధుమూర్తి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎస్టీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రామన్నపేట పంచాయితీ ఎస్టీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని బిఎస్పి ఇంచార్జ్ చిట్టివాద సంగీతరావు కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు గోపికృష్ణను కలిసి కాలనీ సమస్యలపై క్షుణ్ణంగా చర్చించారు. కలెక్టర్‌కు అందించిన అర్జీపై తక్షణమే స్పందించి పనులు నెరవేర్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారుకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఎస్పి మహిళ అధ్యక్షురాలు రాజరాజేశ్వరి, మండల అధ్యక్షురాలు నహిమ, ప్రధాన కార్యదర్శి కటారి గోపి, కోశాధికారి పేరిచెట్ల శివప్రసాద్, కన్వీనర్ అద్దంకి శివ పాల్గొన్నారు



తహశీల్దారును సత్కరిస్తున్న దృశ్యం



వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు, పంచాయతీ కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కొల్లూరు

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు బి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ పంచాయతీ, మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు పని ఒకటే కానీ ఇచ్చే జీతాలు వేరు వేరుగా ఉన్నాయని అన్నారు. మునిసిపల్ కార్మికులకు రూ.21వేలు జీతాలు చెల్లిస్తుండగా పంచాయతీ కార్మికులకు రూ.6వేలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. అయితే కమిషన్ జూన్ 24న ఇచ్చిన ఆదేశాల ప్రకారం జిఒ ప్రకారం గతంలో ఇచ్చిన 132, 142, 680 జిఒ అమలు చేస్తూ పంచాయతీ కమీషనర్ జూన్ 20న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఆక్యుపేషన్ హెల్త్ అలవెన్స్ కింద రూ.4వేలు కచ్చితంగా అమలు చేయాలని కోరారు. బట్టలు, కొబ్బరి నూనె, ఆయిల్, యూనిఫామ్, బీమా కింద రూ.10లక్షలు ఇవ్వాలని కోరారు. పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పంతగాని నాగమల్లేశ్వరరావు, గ్రీన్ అంబాసిడర్లు భాస్కరరావు, చొప్పర కోటేశ్వరరావు, కనపర్తి సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.



ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు

ఇతర సర్వేలు కేటాయించవద్దు

ప్రజాశక్తి - వేటపాలెం

ఎఎన్‌ఎంలకు ఇతర సర్వేలు కేటాయించవద్దని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఆయన స్థానిక ఎంపిడిఒ ఎం రాజేష్ బాబును కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని 19 సచివాలయాలలో పనిచేయుచున్న ఎఎన్‌ఎంలు అందరికీ ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులను ప్రతి నెల 1న ఇవ్వవలసిన సామాజిక పెన్షన్లు తప్ప మరే ఇతర కార్యక్రమాలకు వినియోగించవద్దని కోరారు. ఎంపిడిఓ రాజేష్ బాబు స్పందించి ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, సామాజిక పెన్షన్ల పంపిణీ మాత్రమే చేయమని, మరే ఇతర కార్యక్రమాల్లో పాల్గొనవద్దని, ఎవరైనా పాల్గొనమని మీకు చెపితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపిజిఇఎ వైస్ ప్రెసిడెంట్ జె సుధాకర్, ఎఎన్‌ఎంలు డి సునీత, షేక్ కబీరా, బి సుప్రజ, పి అరుణ, ఎం రాధా పాల్గొన్నారు.



ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'ఏచూరి'కి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిపిఎం బండ్లమిట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. జోన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జీ.రమేష్, మారెళ్ల సుబ్బారావు, ఎన్. వీరస్వామి, పసుపులేటి నరసింహారావు, దండు అంజిరెడ్డి, పోకల కోటేశ్వరరావు, ప్రసాద్, కేఎఫ్. బాబు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు డి మస్తాన్రావు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు

యూరియా బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలి

సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రైతాంగానికి ఇబ్బందులు రాకుండా యూరియాను పూర్తిస్థాయిలో సబ్సిడీపై అందించాలని, అక్రమ నిల్వలు - బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట యూరియా కృత్రిమ కొరతపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వీరారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, సిపిఐ నాయకులు నల్లూరి మురళి, ఎస్.డి. సర్దార్, ఎం.విజయ, శ్రీరామ్ శ్రీనివాసులు, ముత్తన అంజయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య, మోహన్రావు పాల్గొన్నారు.



క్యాష్ అవార్డు అందజేస్తున్న దృశ్యం

నగదు ప్రోత్సాహకం అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో 95 శాతం మార్కులు వచ్చిన 'ది సిటిజెన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్' సభ్యుల పిల్లలకు రూ.10 వేలు క్యాష్ అవార్డు, ప్రశంసాపత్రం సోమవారం అందజేశారు. సొసైటీ మేనేజర్ కరిచేటి ఆంజనేయులు ద్వారా ఈ సంవత్సరం ముగ్గురు విద్యార్థులకు ఇచ్చారు. అవార్డు అందుకున్న వారిలో విద్యార్థులు రావేళ్ల జాహ్నవి, పేర్ని మోక్షజ్ఞ, చిమ్మిరి సాయి సౌమిత్ ఉన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సొసైటీ సిబ్బంది అభినందించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



నోట్‌బుక్స్ అందజేస్తున్న మారెళ్ల

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీ బొమ్మరిల్లు అనాధ చిన్నారులకు స్కూల్ యూనిఫారం, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక సేవలో భాగంగా చిన్నారులకు నోట్‌బుక్స్, బట్టలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ సభ్యులు తాటిపర్తి దివ్య, బొమ్మరిల్లు నిర్వాహకులు షేక్ ఖాశిం, రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్వహించాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

వైద్యరంగంలో పూర్తిగా వెనుక బడిన మార్కాపురం ప్రాంతంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ సారథ్యంలో కొనసాగించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రైవేటుకు అప్పగించడాన్ని వ్యతిరేకించింది. ఈ మేరకు సోమవారం నాటి గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం మార్కాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి డికెఎం రఫి పాల్గొని మాట్లాడారు. మెడికల్ కళాశాలను పి.పి.పి పద్ధతిలో ప్రైవేటుకు అప్పగించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. మెడికల్ కళాశాల భవనాలన్నింటినీ వెంటనే నిర్మించాలన్నారు. కళాశాలకు అనుబంధంగా ఉన్న మార్కాపురం సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను బదిలీ చేయటాన్ని తప్పుబట్టారు. పశ్చిమ ప్రకాశం ప్రజలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా ఉందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో దాదాపు పూర్తి కావచ్చిన మెడికల్ కళాశాలను ప్రైవేటుకు అప్పగించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వ ధోరణి మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్‌కు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు పి.రూబెన్, మల్లికార్జున, జి విక్టర్, ఏనుగుల సురేష్ కుమార్, జనుమాల నాగయ్య,షేక్ కరిముల్లా, షేక్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందిపై దాడికి ఖండన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్



మాట్లాడుతున్న హజరత్తయ్య

నగరంలో పోలీస్ సిబ్బందిపై జరిగిన దాడిని పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. హజరత్తయ్య తీవ్రంగా ఖండించారు. సోమవారం నాడు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇతర అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. ఒంగోలు, శ్రీనగర్ కాలనీ 4వ లైన్‌లో వైసిపి 45వ డివిజన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ భర్త వెన్నపూస వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం ఊరేగింపు కార్యక్రమంలో కర్నూలు ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ఎస్సై డి శ్రీనివాసరావు మరియు సిబ్బంది జి.రవికుమార్(కానిస్టేబుల్) అధిక సౌండ్‌తో వస్తున్నటువంటి డీజే స్పీకర్ బాక్సులు కర్నూల్ ఫ్లైఓవర్ దగ్గర ఆపారన్నారు. అధిక ధ్వని లేకుండా వినాయకుని ఊరేగింపు కార్యక్రమం జరుపుకోమని ట్రాఫిక్ సిబ్బంది కమిటీకి తెలియజేయగా, మద్యం మత్తులో ఉన్న యువకులు ఎవడ్రా మా డీజే ఆపేదని అసభ్యకర పదజాలంతో డ్యూటీలో ఉన్న ఎస్ఐ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ రవికుమార్‌పై దాడి చేశారన్నారు. అదే రోజు సాయంత్రం ఒంగోలు టౌన్ డిఎస్పీ ఆఫీస్ దగ్గర విధులు నిర్వర్తించుచున్న సిబ్బందిపై దౌర్జన్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. సమావేశంలో రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వి.తిరుపతిస్వామి, కో ఆప్షన్ సభ్యులు ఐ. మాల్యాద్రి , మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి, ఎఎస్సై అహ్మద్‌భాషా, పి.సి శివరామకష్ణ పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యు అధికారి బి.చిన ఓబులేసుతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఈపిటిఎస్ వెబ్ సైట్ లో ప్రతిరోజూ అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, వరకుమార్, కుమార్, విజయజ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 49 ఫిర్యాదులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నాడు 'మీకోసం' నిర్వహించారు. మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ రమణకుమార్, ఇతర పోలీసు అధికారులు అర్జీలు స్వీకరించారు. ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీఎస్పీ వి.వి.రమణకుమార్

10 నుంచి జిల్లాస్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 13వ తేదీ వరకు ఎస్ జిఎఫ్ అండర్ -19 విభాగం జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.ఆంజనేయులు తెలిపారు. దీనికి సంబందించిన షెడ్యూల్‌ను సోమవారం ఆయన విడుదల చేశారు. జిల్లాలోని బాలురు, బాలికల కోసం వివిధ క్రీడలను నాలుగు రోజుల పాటు వివిధ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 10న జరుగుమల్లి జిల్లాపరిషత్ హై స్కూల్‌లో బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, రెజ్లింగ్, ఒంగోలు ఏబిఎం జూనియర్ కళాశాలలో టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, ఈత పోటీలు సెప్టెంబర్ 11న ఒంగోలు ఏబిఎం జూనియర్ కళాశాలలో సప్తపది కరాటే, కురాష్, మల్లఖంబ్, షఉటింగ్, సాఫ్ట్ టెన్నిస్, ఆర్చరీ పోటీలు, సెప్టెంబర్ 12న శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫుట్‌బాల్, సైక్లింగ్, రగ్బీ, బీచ్ వాలీబాల్ పోటీలు, సెప్టెంబర్ 13న సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉషు, జూడో, కబడ్డీ, కరాటే, మాడర్న్ పెంటాథ్లాన్, టేక్వాండో, వాటర్‌పోలో, థాంగ్‌టా పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని తెలిపారు.

ఇమామ్‌ల గౌరవ వేతనం విడుదల చేయాలి

వైసిపి నాయకుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన ఇమామ్, మౌజన్‌లకు ఇచ్చే గౌరవ వేతనం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైసిపి నాయకులు కలెక్టర్ తమీమ్అన్సారియాకు వినతి పత్రం అందజేశారు. సోమవారం నాడు ఆ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్ బాషా, ఒంగోలు కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్ తదితరులు కలెక్టర్‌ను కలిసి అర్జీ అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కె నూర్ అహమ్మద్, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఎం ఏ గఫార్ ఆలిఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రహమతుల్లా, ఎస్ కె బాజి పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

జీవన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దళిత నేత నీలం నాగేంద్రరావు కృషితో చింతగుంట్ల జీవన్ హత్య కేసులో జీవన్ భార్యకు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ మంజూరు చేశారు. సోమవారం గ్రీవెన్స్ హాలులో ఉద్యోగ నియామక పత్రాన్ని జీవన్ భార్య జ్యోతికి అందజేశారు. కార్యక్రమంలో జెసి ఆర్.గోపాలకృష్ణ, ఏఓ రవికుమార్, సూపరింటెండెంట్ సాయి, మాలమహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, రవి పాల్గొన్నారు.

డైట్ కాలేజీలో 'కల్చరల్ ఫెస్ట్'

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కల్చరల్ ఫెస్ట్-2025 లో భాగంగా ప్రకాశం జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 11, 12 తేదీలలో మైనంపాడు డైట్ కళాశాలలో జరగనున్నాయని ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి పోటీలు 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు నిర్వహించబడతాయన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 56 మండలాల ప్రభుత్వ, ప్రైవేట్, కెజిబివి, ఏపీ రెసిడెన్షియల్, సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యార్థులు పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

రైతులతో ఆడుకుంటున్న ప్రభుత్వం

- కొనుగోలు ప్రారంభించిన కేంద్రంలోని కొనాలి
- పొగాకు రైతులకు వెంటనే డబ్బు చెల్లించాలి
- తిరస్కరించిన బేళ్లను క్వింటా రూ.4 వేలకు కొనాలి
- ధర్నాలో రైతు నాయకులు నాగబోయిన డిమాండ్

ప్రజాశక్తి - పంగులూరు

బర్లీ పొగాకు రైతులతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటుందని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని రైతు సంఘం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు ఆరోపించారు. రైతులు కష్టపడి పండించిన బర్లీ పొగాకు కొనుగోలులో ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడుతుందని అన్నారు. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద రైతులు ధర్నా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా రైతుల వద్దకు జనవరిలో వచ్చిన పొగాకును ఇంతవరకు అమ్ముకో లేని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని అన్నారు. పంగులూరు మార్కెట్ యార్డులో మూడు నెలల క్రితం బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపారు. గోడౌన్ల పేరుతో ఇప్పటికీ తూర్పు కొప్పెరపాడు, అద్దంకి, పొదిలి ప్రాంతాలకు పొగాకు కొనుగోలు కేంద్రాలను మార్చారని ఇప్పుడు పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని పొగాకు అక్కడకు



తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

తీసుకురమ్మంటున్నారని అన్నారు. దీనివలన రైతుకు రవాణా చార్జీలతో పాటు, మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుందని చెప్పారు. మొదట కొనుగోలు ప్రారంభించిన కేంద్రంలోనే పొగాకు కొనాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కొన్న పొగాకు ఇంతవరకు పైసా డబ్బులు రాలేదని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు వస్తాయని చెప్పిన అధికారుల మాటలు ఆచరణలో అమలు కాలేదని అన్నారు. వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీరక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతులకు రావలసిన డబ్బును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తేమ శాతం, నాణ్యత పేరుతో ఎక్కువ శాతం పొగాకు చెక్కులను వెనక్కి తిప్పి పంపుతున్నారని, దీనివలన ఇప్పటికీ రైతుల దగ్గర 30శాతం పొగాకు ఉందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలుపనేని రామారావు అన్నారు. అధికారులు తిప్పి పంపిన పొగాకును క్వింటా రూ.4వేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కోరిశపాడుకు చెందిన రైతుల పొగాకును మచిలీపట్నం తీసుకురమ్మని అధికారులు మెసేజ్లు పెడుతున్నారని, అంత దూరం తీసుకువెళ్లే పరిస్థితి ఇక్కడ రైతులకు లేదని అన్నారు. ప్రభుత్వం రైతుల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, రైతులంటేనే లెక్కలేనితనం ఈ ప్రభుత్వానికి ఉందని అన్నారు. బర్లీ పొగాకు కొనుగోలుకు రూ.273 కోట్లు కేటాయించామని పాలకులు చెప్పారని, రూ.130 కోట్ల విలువచేసే 15 మిలియన్ కిలోల పొగాకు ఇప్పటివరకు కొన్నారని, వీరందరికీ డబ్బులు ఇచ్చే అవకాశం ఉన్న, ప్రభుత్వం మాత్రం ఇవ్వకుండా తాత్సారం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం లెక్కల ప్రకారం ఇంకా 25 మిలియన్ కిలోల పొగాకు రైతుల వద్ద ఉందని చెబుతున్నారని అన్నారు. ఆ పొగాకును కూడా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం తహశీల్దారు పి సింగారావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మాజీ అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు, రైతులు నాయపాము ప్రభాకర్, మద్దినేని సురేష్, మూల విశాల సిద్ధిరామయ్య, రావూరి ఆంజనేయులు, రామచంద్ర రాజు, రోశయ్య, కోటయ్య, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

గోపాలపురంలో వైద్యశిబిరం

'ప్రజాశక్తి' కథనానికి స్పందన



ఇంటింటి సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - అద్దంకి

'విష జ్వరాలతో మంచం పట్టిన ప్రజలు' అనే శీర్షికతో ప్రజాశక్తిలో ప్రచురిత మైన కథనంపై అధికారులు స్పందించారు. మండలంలోని గోపాలపురంలో వైద్య అధికారులు, సిబ్బంది ఇంటింటి సందర్శన చేశారు. జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న తుపాకుల ప్రభావతి ఆరోగ్యంపై సమాచారం తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలో వ్యాధులకు అవకాశం ఉండే నీటి తొట్లు, పూల కుండీలు, పాతటైర్లు, కూలర్లు, మరమ్మత్తులకు గురైన ఫ్రిజ్లు, టీ కప్పులు, కొబ్బరి బోండాలను సిబ్బందిచే తొలగించినట్లు మోదేపల్లి వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీహర్ష తెలిపారు. వ్యాధులపై ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు అవగాహన కల్పించారు. ఎస్టీ కాలనీలో పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి పదార్థాలు తీసుకోవాలని, తినే పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే టైఫాయిడ్ వంటి జ్వరాలు రాకుండా నిరోధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎం, కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్వరపీడిత ప్రాంతాల్లో నీటి పరీక్షలు చేయాలి

జ్వరాలు ఉన్నచోట నీటి పరీక్షా నమోనాలు, యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రత్నమన్ మహన్ అన్నారు. పట్టణంలోని గాజులపాలెం, అద్దంకి క్లస్టర్ పరిధిలోని కాకానిపాలెం, మోదేపల్లి, మేదరమెట్ల, కోరిసపాడు, అద్దంకి ప్రాథమిక వైద్యశాల అధికారులు, పర్యవేక్షిక సిబ్బందితో జ్వరాల తీవ్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ప్రాథమిక వైద్యశాల రూట్ మ్యాప్ తయారు చేసుకొని పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. తద్వారా వ్యాధులు అరికట్టవచ్చని తెలిపారు. ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచి జ్వరం నోటిపై చేసి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. యాంటీ లార్వా ప్రక్రియకు అవసరమైన నిల్వలు వెంటనే పంపగలమని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జయసింహ, డార్టక్ శ్రీ హర్ష, డాక్టర్ హరికృష్ణ, అక్షిత, చిట్టిబాబు, సబ్ యూనిట్ అధికారులు అర్జునరావు, ఆరోగ్య విస్తరణాధికారిలు నాగేశ్వరరావు, జానీ, బ్రహ్మానందం, పిహెచ్ఎన్ కన్యాకుమారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్య అధికారి రత్నమన్ మోహన్

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - రేపల్లె

రైతులందరూ వరిలో కలుపు యజమాన్యం పద్ధతులు పాటించాలని ఎఒ ఎ మహేష్ బాబు అన్నారు. మండలంలోని పంట పొలాలను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట దిగుబడిపైన, కలుపు యజమాన్యం చాలా కీలకమని, రైతులు సరైన యజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కలుపు నిర్మూలించి, సరైన మోతాదు మేరకు పంటకు నత్రజని సంబంధిత ఎరువులు వాడాలని పేర్కొన్నారు. సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కోరారు.



యాజమాన్య పద్ధతులు వివరిస్తున్న ఎఒ మహేష్ బాబు



ప్రశ్నాపత్రం ఆవిష్కరిస్తున్న హెచ్ఎం సరోజిని

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో 'ప్రతిభా పరీక్ష' సోమవారం నిర్వహించారు. ప్రశ్నాపత్రాన్ని హెచ్ఎం దేవరకొండ సరోజిని ఆవిష్కరించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, వి జయంతి 'ప్రతిభా పరీక్ష' నిర్వహించారు. 10వ తరగతికి చెందిన 70 మంది విద్యార్థులు పాల్గొనగా పి మధుమిత, జి సాయిశ్రీ, కె గౌతమి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వేణుగోపాలరావు బహుమతులు ఏర్పాటు చేయగా 'జనవిజ్ఞాన వేదిక' రాష్ట్ర అధ్యక్షులు కుర్రా రామారావు, హెచ్ఎం డి సరోజిని, ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎవి సుబ్బారావు, కె సోమశేఖర్, పి పోతురాజు, ఎల్ అంజమ్మ, రాంబాబు, జె దేవబిక్షం, ఎం బ్రహ్మానందరెడ్డి, జె శ్రావణి పాల్గొన్నారు.



వైద్య సిబ్బంది సత్కరిస్తున్న ఎంపిపి, జడ్పిటిసి

ఉత్తమ ఆరోగ్య సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు పిహెచ్సిలో ఫార్మసి అధికారిగా పనిచేస్తున్న జె శివకుమారి, ఆరోగ్య కార్యకర్త టి లక్ష్మీదుర్గ జిల్లా ఉత్తమ అవార్డులు పొందిన సందర్భంగా పిహెచ్సి ఆవరణలో ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి ఆధ్వర్యంలో సోమవారం సన్మానంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకితభావంతో సేవా దృక్పథం కలిగి మెరుగైన సేవలు అందించే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందిన అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ జి అబ్రహం లింకన్, ఎల్ పవన్ చైతన్య, వైద్యశాల సిబ్బంది, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - చీరాల



శ్రీకౌసల్య (ఫైల్ ఫోటో)

మహిళ ఊరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఈపురిపాలెం ఇందిరానగర్లో సోమవారం చోటుచేసుకుంది. జొన్నాదుల శ్రీ కౌసల్య (23) అనే మహిళకు రాము అనే వ్యక్తితో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే కొంతకాలం సజావుగానే సాగిన వారి కాపురంలో కలహాలు రావటంతో వివాహం జరిగిన ఆరు నెలలకే భర్త నుండి విడిపోయి ఇందిరానగర్లోని ఆమె పుట్టింటిలో ఉంటుంది. ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ ఇంటిలో ఎవరు లేని సమయంలో చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న ఈపురిపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతి గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి రెండేళ్ల బాబు ఉన్నారు.



బహుమతులు అందచేస్తున్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వైఆర్ ఉన్నత పాఠశాల్లో గతేడాది 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక నగదు బహుమతులు అందించారు. పాఠశాల ఆవరణలో 1986–87 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వార్షిక ఉపకార వేతనాల బహుమతి ప్రధానం సోమవారం చేశారు. ఎంఈఓ శివ కోటేశ్వరరావు, వెంకట్రామయ్య మాట్లాడారు. దాతల సహకారం అందిపుచ్చుకొని మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. రూ.30 వేలు నగదును విద్యార్థులకు అందచేసినట్లు హెచ్ఎం తెలిపారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని, మంచి మార్కులతో ఉన్న భవిష్యత్తు అందుకోవాలని కోరారు. పదోతరగతి ఫలితాలు జీవితంలో అన్ని పరీక్షలకు ప్రామాణికమని చెప్పారు. కార్యక్రమంలో పి శ్రీనివాసరావు, బి సురేష్, గోండ్రాల రామకృష్ణ, గోండ్రాల సోమయ్య, షేక్ ఉబేదుల్లా, విద్యార్థులు కార్తీక్, నవీన్, శ్యామ్ భాగేష్, కామాక్షి, కీర్తన, హెచ్ఎం రాజశేఖర్ పాల్గొన్నారు.

కత్తితో బెదిరించాడని ఫిర్యాదు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని కృష్ణ వైన్ షాపుకు గొర్రెముచ్చు శ్యామ్ అనే యువకుడు మద్యం కోసం వచ్చి కత్తితో బెడిరించాడని వైన్ షాపులో పనిచేస్తున్న కాశీ తెలిపారు. అకారణంగా తనతో గొడవ పడ్డాడని అన్నారు. ఇదేంటంని ప్రశ్నించినందుకు తోటి సిబ్బందితో కూడా వాదన చేస్తూ వెంటనే బయటకు వెళ్ళి తన ద్విచక్ర వాహనంలో ఉన్న కత్తిని తీసుకుని వచ్చి పొడిచేస్తానని తనను బెదిరిండని అన్నారు. విషయం గమనించిన తోటి సిబ్బంది వెంటనే అప్రమత్తమై అతని బారి నుండి కాపాడారని అన్నారు. బెదిరింపుకు పాల్పడిన వ్యక్తి వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయారని తెలిపారు. దీంతో నివ్వరపోయిన బాధితుడు సోమవారం జరిగిన విషయంను ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఇది ఇలా ఉండగా గతంలో కూడా సంఘం థియేటర్ వద్ద ఓ చిరు వ్యాపారిని ఇదే శైలిలో బెదిరించినట్లు పోలీసులకు తెలిపారు.

బైటమంజులూరును చుట్టుముట్టిన విష జ్వరాలు

- ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురు జ్వర బాధితులు
- రూ.వేలల్లో ఖర్చు పెడుతున్న బాధితులు
- బాధితుల వైపు కన్నెత్తి చూడని అధికారులు



వైద్యశాల్లో చికిత్స పొందుతున్న రోగులు

ప్రజాశక్తి - పంగులూరు

విష జ్వరాలు ఆ గ్రామాన్ని చుట్టుముట్టాయి. ప్రతి ఇంటిలోనూ ఇద్దరు, ముగ్గురు జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రైవేటు వైద్యులు, ఆర్ఎంపీలకు రూ.వేలల్లో ఖర్చు పెడుతున్నారు. గత 15 రోజులుగా మండలంలోని బైట మంజులూరు గ్రామస్తులు జ్వరాలతో సతమతం అవుతున్నారు. గ్రామానికి చెందిన అనేకమంది విష జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రారంభంలో జ్వరం ఉంటుంది. ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, తలనొప్పితో బాధపడుతూ ఉంటున్నారు. లేచి అడుగేయాలంటే నీరసం. మనుషుల్లో శక్తి సన్నగిల్లి పోతుంది. డెంగ్యూ జ్వరాలు, టైఫాయిడ్ జ్వరాలు, మలేరియా జ్వరాలు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రతి ఇంటిలో పిల్లలు, పెద్దవాళ్లు జ్వరం బారిన పడుతున్నారు. జ్వరం వచ్చిన వాళ్ళు ఆర్ఎంపీలు, ప్రైవేటు వైద్యుల దగ్గరకు వెళ్లటంతో రూ.వేలల్లో ఖర్చు అవుతున్నట్లు చెబుతున్నారు. ఇంతవరకు ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ఎవరు తమను పట్టించుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో తాము ఆర్ఎంపీలు, ప్రవేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తుందని చెబుతున్నారు.

పదిరోజులుగా జ్వరంతో ఇబ్బందులు



సంధిపోగు నిర్మల

పది రోజుల నుండి కాళ్ల వాపులు, జ్వరం, ఒళ్ళు నొప్పులతో బాధ పడుతున్నట్లు ఎస్సీ కాలనీకి చెందిన సందిపోగు నిర్మల చెప్పారు. ముప్పవరంలోని ఒక ఆర్ఎంపీ దగ్గర, బైటమంజులూరులోని ఒక ప్రైవేట్ వైద్యుని దగ్గర, భగవాన్ రాజుపాలెంలోని ఒక ఆర్ఎంపి దగ్గర చూయించుకున్నానని తెలిపారు. తనకు ఇప్పటివరకు రూ.10వేలు ఖర్చు అయిందని చెప్పారు. ఇంట్లో తన ఇద్దరు పిల్లలు, భర్త దానియేలు, అత్త ఎలిసెమ్మ కూడా జ్వరాల బారిన పడ్డారని తెలిపారు. పిల్లలను చిలకలూరిపేటలోని సురేష్ బాబు దగ్గర చూపించామని, అక్కడ రూ.5వేలు ఖర్చు అయ్యాయని చెప్పారు. అత్త ఎలిసెమ్మకు ఆర్ఎంపి దగ్గర రూ.5వేలైందని, భర్త దానియేలుకు రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో రూ.వెయ్యి ఖర్చయిందని తెలిపారు.

కాళ్లు, కీళ్ల నొప్పులు బాధిస్తున్నాయి



ఎస్ ఏసు, బాధితుడు

తనకు వారం రోజుల నుండి జ్వరం, కాళ్లు, కీళ్ల నొప్పులు ఉన్నాయని, రావినూతల వెళ్లి అక్కడ పరీక్షలు చేయించుకుంటే టైఫాయిడ్ అని చెప్పారని ఎస్ ఏసు తెలిపారు. ముప్పవరంలోని ఆర్ఎంపి దగ్గర కూడా చూయించుకున్నామని, రూ.2200 ఖర్చయిందని చెప్పారు. తన భార్య వెంకాయమ్మ కూడా మూడు రోజుల క్రితం కీళ్లు పట్టుకున్నాయని, ముప్పవరంలోని ఆర్ఎంపి దగ్గరికి వెళ్తే వైరల్ జ్వరాలని మందులు వాడాడని, ఇప్పటికే ఆమెకు రూ.1100 ఖర్చయిందని చెప్పారు.

విషజ్వరాలు ఉన్నాయి



డాక్టర్ బాల రాజేశ్వరి

మండలంలో ప్రస్తుతం ఉష జ్వరాలు విపరీతంగా ఉన్నాయని పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి తెలిపారు. ఆమె ప్రజాశక్తితో సోమవారం మాట్లాడారు. వాతావరణ ప్రభావం వలన ప్రతి గ్రామంలో విష జ్వరాలు ఉన్నాయని తెలిపారు. డెంగ్యూ జ్వరాలు ఉన్నట్లు మాత్రం తమ దృష్టికి రాలేదన్నారు. జ్వరంతో బాధపడే 40 మంది సోమవారం ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. వారిలో ఎవరికి డెంగ్యూ లక్షణాలు లేవని చెప్పారు. విష జ్వరాలు రావడానికి పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడమేనని చెప్పారు. వీధుల వెంట చెత్తా చెదారం, సైడ్ కాలువల్లో నీళ్లు నిలబడి దోమలు, ఈగలతో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ప్రజలు కాచి చల్లార్చిన నీళ్ల తాగాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతగా ఉండాలని చెప్పారు. ఫ్రూట్స్ తినాలని చెప్పారు. వైద్య సిబ్బంది పరిశీలన తక్కువగా ఉందనే విమర్శకు స్పందిస్తూ తమ సిబ్బంది నిరంతరం ప్రజలను సందర్శిస్తున్నారని చెప్పారు. అనారోగ్యంగా ఉన్న వారిని పరిశీలించి పరీక్షలు చేస్తున్నారని తెలిపారు.

అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

రైతులు తాము సాగు చేసిన భూమికి సరిపడా యూరియా మాత్రమే కొనుగోలు చేయాలని, అంతకుమించి ఎక్కువ యూరియా కొనుగోలు చేయొద్దని తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎరువుల లభ్యత, వాడకంపై అధికారులు సమావేశం నిర్వహించారు. కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు యూరియా గురించి రైతుల్లో ఉండే అపోహలు నివృత్తి చేయాలని, యూరియా పంపిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు విఎఎ, విఆర్ఓలకు వివరించారు. రైతుల సాగు భూమి సామర్థ్యం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని చెప్పారు. అనవసరంగా ఎక్కువగా కొని నిల్వ ఉంచకుండా చూడాలని తెలిపారు. ఎవరైనా అక్రమంగా యూరియా నిల్వ ఉంచితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో రైతుల అవసరాల మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని తెలిపారు. యూరియా కొరత రాకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్న విషయాన్ని వివిధ మాధ్యమాల ద్వారా దేవాలయాల్లోని మైక్ ద్వారా తెలియజేయాలని, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. రైతు సేవా కేంద్రం, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు సమక్షంలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఎఒ కె భాస్కరరావు, ట్రైనీ ఎస్ఐ గోపి, డిప్యూటీ ఎంపిడిఒ కోసనా సత్యనారాయణ పాల్గొన్నారు.

పంగులూరు : ప్రస్తుత వ్యవసాయ సీజన్లో యూరియా కొరత లేదని తహశీల్దారు పి సింగారావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన యూరియా ప్రస్తుతం వివిధ ఫెర్టిలైజర్స్ షాపుల్లో నిల్వ ఉంచామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. మండలంలో వ్యవసాయ సీజన్ ఇంకా ప్రారంభం కాకపోవటంతో రైతులకు యూరియా అంత అవసరం లేదని చెప్పారు. రబి సీజన్లో అవసరం ఉంటుందని చెప్పారు. రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. షాప్ యజమానులు యూరియా విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడ వద్దని చెప్పారు. ఎఒ దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్‌లో 122 హెక్టార్లలో వరి సాగు కావలసి ఉండగా ప్రస్తుతం 40 హెక్టార్లలోనే సాగైందని తెలిపారు. అందువలన యూరియా కొరత ఉండదని చెప్పారు. ఎంపిడిఒ స్వరూపరాణి మాట్లాడుతూ యూరియా దొరక్కపోతే రైతులు అధికారులను సంప్రదించాలని కోరారు.



నగరంలో ఎరువులు పంపిణీ చేస్తున్న అధికారులు

నగరం : మండలంలోని పెదమట్లపూడి రైతు సేవ కేంద్రానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చినదని ఎఒ వి రమేష్ బాబు తెలిపారు. రైతు సేవ కేంద్రాలకు యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు అవసరం ఉందని ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అవసరమైన మేరకు ఎరువులు నిరంతరం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు యూరియా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహశీల్దారు, ఎఒ, ఎస్ఐ త్రీమెన్ టీంగా ఏర్పడి అన్ని రైతు సేవ కేంద్రాలు, పిఎసిఎస్‌ల ద్వారా యూరియా పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యూరియా గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి మాట్లాడుతూ వరి పంటకు ఏ దశలో ఎంత మోతాదులో ఎరువులు వేయాలనే విషయాలపై అవగాహన కల్పించారు. అలానే నానో యూరియా, నానో డిఎపి వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో తహశీల్దారు జి నాంచారయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : మండలంలోని ఇసుకపల్లి పిఎసిఎస్ నందు ఎరువుల పంపిణీ చేశారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని వ్యవసాయ అధికారులు తెలిపారు. యూరియా పుష్కలంగా వస్తుందని అన్నారు. ఇప్పటివరకు మండలంలో పిఎసిఎస్ ద్వారా 527 మెట్రిక్ టన్నులు, జిడిసిఎంఎస్ ద్వారా 198 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల ద్వారా 208 మెట్రిక్ టన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కేతేపల్లి, పిరాట్లంక, అరవపల్లి, రాజు కాలవ, కారుమూరు, చోడయపాలెం గ్రామాలకు యూరియా రానున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలు రైతులు సంబంధిత పత్రాలతో సంప్రదించాలని అన్నారు. తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, సిఐ మల్లికార్జున్, సుమంత్, లక్ష్మణ్ సాయి, సొసైటీ సెక్రటరీ నాగజ్యోతి పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలో పిఎసిఎస్‌ల ద్వారా యూరియా పంపిణీ చేసినట్లు ఎఒ వి నరేంద్రబాబు తెలిపారు. కొల్లూరు పిఎసిఎస్‌లో 19.80 మెట్రిక్ టన్నులు, ఈపూరు పిఎసిఎస్‌లో 19.80 మెట్రిక్ టన్నులు, దోనేపూడి పిఎసిఎస్‌లో 19.80 మెట్రిక్ టన్నులు, జిడిసిఎంఎస్ కొల్లూరులో 9.9 మెట్రిక్ టన్నులు మొత్తం 69.30 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పిఎసిఎస్ ప్రెసిడెంట్, వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీసు పాల్గొన్నారు

కారంచేడు : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా ఔట్రీచ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ నాగరాజు మాట్లాడుతూ రైతులు ఎరువులను సిఫార్సు మేరకే వాడుకోవాలని అన్నారు. యూరియా ఎకరాకు మూడు బస్తాలు చొప్పున వాడుకోవాల్సి ఉందని తెలిపారు. రైతులు పొలంలో జీవన ఎరువులైన పిఎస్బి అజోస్పైరిల్లమ్, పొటాష్ రిలీజింగ్ బ్యాక్టీరియాని ఉపయోగించాలని తెలిపారు. ద్రవజీవామృతం వాడుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చుని చెప్పారు. కార్యక్రమంలో ఎడిఎ ప్రవీణ, తహశీల్దారు నాగరాజు, జెడ్‌పిఎన్ఎఫ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేమూరు : మండలానికి 27.27 మెట్రిక్ టన్నులు యూరియా దిగుమతి కాగా వాటిని రైతులకు సోమవారం సరఫరా చేసినట్లు ఎఒ ప్రేమ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు జిడిసిఎంఎస్‌కు 9.9 మెట్రిక్ టన్నులు, వేమురు పిఎసిఎస్‌కు 9.9 మెట్రిక్ టన్నులు రాగా వాటిని చావాలి గ్రామానికి పంపించినట్లు చెప్పారు. పెరవల్లిపాలెం గ్రామానికి 9.9 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని విధంగా ప్రతి ఒక్కరికి రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి ఆధ్వర్యంలో అందజేశామన్నారు. బలిజేపల్లికి 9.9 మెట్రిక్ టన్నులు, పెనమర్రు గ్రామానికి 19.8 మెట్రిక్ టన్నుల యూరియా త్వరలో రానున్నట్లు వివరించారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌కు యూరియా ఎలాంటి కొరతా లేదని రైతులు గమనించి అవసరమైన మేరకే యూరియాను పొందాలని సూచించారు.



తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

రూ.10 లక్షల విలువైన ఎరువులు సీజ్

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని కెల్లంపల్లి పంచాయతీలోని బసవాపురంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం రవిబాబు ఆధ్వర్యంలో ఎరువులు తనిఖీ చేశారు. తనిఖీల్లో శ్రీలక్ష్మి ట్రేడర్స్, శ్రీలక్ష్మి శ్రీనివాస ట్రేడర్స్, శ్రీ వెంకట సాయి తేజ ట్రేడర్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లు పరిశీలించారు. స్టాకు రిజిస్టర్ సరిగా లేనందున స్టాకు బోర్డులో నిల్వలు సరిగా రాయని కారణంగా యూరియా నియంత్రణ చట్టం కింద 1985 క్లాస్ 28, 1డి ప్రకారం డీఏపీ 480 బస్తాలు రూ.6.14 లక్షలు, 20.20.0.13 ఎరువులు 343 బస్తాలు రూ.4.63 లక్షలు విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేసి సీజ్ చేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎఒ శివ నాగ ప్రసాద్, ఎఒ ఎ తిరుమలరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న రైతు నాయకులు

ఎరువుల కొరత నివారించాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ కార్యదర్శి ఖాదర్ బాషా తెలిపారు. స్థానిక తహశీల్దారు కె రవి బాబుకు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఖాదర్ భాష మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు కావస్తున్నా యూరియా కొరత రైతులను వెంటాడుతుందని అన్నారు. ఎరువుల దుకాణాల వద్ద రైతులు క్యూలో నిలబడ్డ దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో ఎం వెంకాయమ్మ, రమణయ్య, మాదాల యలమందయ్య, చీదర్ల కొండయ్య పాల్గొన్నారు.



హాజరైన చిన్నపత్రికల సంపాదకులు

చిన్నపత్రికలపై జిఎస్‌టి రద్దు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గ సమావేశాలు మండలంలోని సింగరకొండలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, గుండ్లకమ్మ పత్రిక సంపాదకులు సందిరెడ్డి కొండలరావు అధ్యక్షతన నిర్వహించారు. పత్రికా రంగాన్ని వ్యాపార రంగంగా కాకుండా సేవా రంగంగా పరిగణించి పత్రికలపై ఉన్న జిఎస్‌టి వెంటనే ఎత్తివేయాలని కోరారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు ఇస్తున్న పోస్టల్ సేవలు కొనసాగించాలని అన్నారు. పిఆర్‌జిఎస్ ప్రెస్ సేవా పోర్టల్‌ను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వాలకు నివేదించినట్లు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, సమాచార కమిషనర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆర్ఎం భాష, రైతు నేస్తం పత్రికా సంపాదకులు పద్మశ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కేశవదత్త చందోల (ఉత్తర ప్రదేశ్) ప్రధాన కార్యదర్శి శంకర్ కటేరా (గుజరాత్), మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరాఖండ్, తమిళనాడు, పాండిచ్చేరి, అస్సాం, మణిపూర్, కర్ణాటక ఢిల్లీ తదితర రాష్ట్రాల నుండి 70 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో

నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

ఎస్పీ తుషార్ డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదుల పూర్వాపరాలను విచారించి, వాస్తవమైనట్లయితే చట్టపరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. పోలీసు అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. అత్తారింటి వేధింపులు, కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు తదితర సమస్యలపై మొత్తం 52 అర్జీలు పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్, పీజీఆర్ఎస్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్ డీ-అడిక్షన్‌పై అవగాహన కల్పించాలి

ఇన్‌ఛార్జి జేసీ గంగాధర్‌గౌడ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని స్కూల్స్. కళాశాలలు, గ్రామాలలో ఎయిడ్స్, డ్రగ్ డి అడిక్షన్‌పై విసృతంగా అవగాహన కల్పించాలని ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్ కోరారు. ఈ అంశాలపై అవగాహన కోసం రూపొందించిన హ్యాండ్ బుక్, హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్‌ను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ జిల్లాలో రెండు నెలల పాటు ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వ తేదీ వరకు ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ హెచ్ఐవి, ఎయిడ్స్ మరియు డ్రగ్ డి అడిక్షన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డిఆర్‌డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, హెల్ప్ టిఇ ప్రాజెక్టు డైరెక్టర్ సాగర్ పాల్గొన్నారు.

జిల్లాలో ఎరువుల కొరత లేదు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల జిల్లాలో ఎరువుల కొరత లేదు, రైతులు ఆందోళన చెందవద్దు అని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి రైతులకు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 16,845 మెట్రిక్ టన్నుల యూరియా మార్క్‌ఫెడ్, ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ కు అందించడం జరిగింది. ఆది,సోమవారాల్లో జిల్లాకు ఎరువులు రైల్ హెడ్ ద్వారా జిల్లాకు వచ్చాయి. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ద్వారా 760 మెట్రిక్ టన్నులు,ఇండియన్ పొటాష్ లిమిటెడ్ ద్వారా 1,015 మెట్రిక్ టన్ను లు, రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమి టెడ్ నుంచి 500 మెట్రిక్ టన్నులు మొత్తంగా 2,275 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాకు వచ్చాయి. పైన తెల్పిన ఎరువులు రైతులకు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ ఎరువులు జిల్లా లోని 62 రైతు సేవా కేంద్రాలకు, 23 సహకార సంఘాలకు కేటాయించడం జరిగింది. రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని, రైతుల కోసం కలెక్టర్ కార్యాలయంలో 8247040131 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచామని ఈ నెంబరుకు కాల్ చేసి ఎరువులకు సంబంధించి ఏ విధమైన సమాచారమైన తెలుసుకొన వచ్చని కలెక్టర్ తెలిపారు. ఎరువులు ఈ ఖరీఫ్ సీజన్‌కు పుష్కలంగా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

'అన్నదాత పోరు'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- చీరాల

రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల బ్లాక్ మార్కెట్ విక్రయాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతుల సమస్యలకు అండగా నేడు జరుగనున్న అన్నదాత పోరు కార్యక్రమంను జయప్రదం చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు. రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో సోమవారం చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ కార్యక్రమం ముందుగా చీరాల పట్టణంలోని ముక్కోణం పార్క్ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభమై, అనంతరం ర్యాలీగా చీరాల ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పిస్తారని ఆయన వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతు సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేష్ బాబు పిలుపునిచ్చారు.



సమావేశంలో పాల్గొన్న మాగుంట

గృహ నిర్మాణ మంత్రిత్వ సమావేశంలో 'మాగుంట'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఛైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఢిల్లోలోని పార్లమెంట్ భవనం కమిటీ హాలులో సోమవారం గహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో భాగంగా "స్వచ్ఛ్ భారత్ మిషన్ (పట్టణ) అమలును మూల్యాంకనం చేయడం" పలు అంశాలపై గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో ఎంపీ మాగుంట చర్చించారు. సమావేశంలో గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేషనల్ స్పోర్ట్స్ డేలో ప్రతిభ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నేషనల్ స్పోర్ట్స్ డే లో భాగంగా రాష్ట్ర స్థాయిలో తిరుపతిలో జరిగిన క్రీడా పోటీల్లో బాపట్ల జిల్లా కు చెందిన బాల బాలికలు ప్రతిభ కనబరిచి ఖోఖోలో గోల్డ్ మెడల్, వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగం లో గోల్డ్, సిల్వర్ కైవసం చేసుకున్నారు, అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో రెండో స్థానం పొంది సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. జోనల్ విభాగంలో బాక్సింగ్ లో 3 గోల్డ్, బాలుర విభాగంలో 1 గోల్డ్ పొందారు. పోటీలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన క్రీడాకారులను కలెక్టర్ వెంకట మురళి సోమవారం అభినందించి నగదు మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో క్రీడా భివృద్ధి అధికారి పాల్‌కుమార్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ముస్లిం మౌజన్లు, ఇమాముల కు చెల్లించాల్సిన 11 నెలల బకాయిలను తక్షణమే చెల్లించాలని జిల్లా వైసిపి మైనారిటీ సెల్ నేతలు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికి వినతిపత్రం అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో

అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ జె.వెంకటమురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను స్వయంగా స్వీకరించి.. కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన వాటికి ఆడిటింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆడిటింగ్ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తలపై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. యూరియా సరఫరా లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు సష్టిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఏవోలు, ఏడిఏలను హెచ్చరించారు. ఈ నెల 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ అధునాతన రైస్ కార్డులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో లబ్ధిదారులందరికీ అధునాతన రైస్ కార్డులు అందజేయాలని ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్‌గౌడ్ పౌర సరఫరాల అధికారులకు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ ఈపాస్ మిషన్ ను రైస్ డీలర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 4,71,382 మంది లబ్ధిదారులకు కొత్త అధునాతన రైస్ కార్డులను అందజేసేందుకు 1,123 ఈపాస్ మిషన్లు సరఫరా చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఈపాస్ మిషన్ల ద్వారా ఈనెల 15వ తేదీ నుండి అధునాతన రైస్ కార్డులను సిబ్బంది లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఈ కేవైసీ అనంతరం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అధునాతన రైస్ కార్డులు అందజేయుటలో ప్రజా ప్రతినిధుల సహకారం పొందాలని ఆయన పౌర సరఫరా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జమిర్ భాష పాల్గొన్నారు.

నేడు 30 పోలీస్ యాక్ట్ అమలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా లోని రేపల్లె, బాపట్ల, చీరాల సబ్ డివిజన్ లలో ఉన్న పోలీసు స్టేషన్ ల పరిదిలలో నెలకొని ఉన్న పరిస్థితుల దష్ట్యా మంగళవారం ఎటువంటి నిరసన కార్యక్రమాలకు బాపట్ల జిల్లా పరిధిలో పోలీసు అధికారులు అనుమతులు ఇవ్వలేదు. నిరసన కార్యక్రమాలకు అనుమతులు లేని కారణంగా 30 పోలీసు యాక్ట్ నియమ నిబంధనలను అతిక్రమించి పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుషార్‌డూడీ ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర పండుగగా బీచ్ ఫెస్టివల్

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు భద్రత ఏర్పాట్ల నిమిత్తం నాలుగు ఎస్డిఆర్ఎఫ్ బందాలు నియమించాలని చెప్పారు. ఒక రోజుకి కనీసం 80 వేల నుంచి లక్ష మంది వరకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున, పర్యాటకుల సంఖ్యకు తగినట్టుగా సరిపడా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల కోసం హెలి రైడ్స్, పారా గ్లైడింగ్, కయాకింగ్, పారాసైలెంగ్, ఫోర్ వీలర్స్ రైడ్స్, గుర్రాలు, ఒంటెలు ప్రదర్శన, జెయింట్ వీల్, డ్రాగన్ ట్రైన్, రంగులరాట్నం, కొలంబస్, బ్రేక్ డ్యాన్స్, రైడ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు అత్యంత ఆహ్లాదం, సరదాగా, సంతోషంతో గడిపే వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులతో పాటు మెరైన్ పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. బీచ్ ఫెస్టివల్ కు వచ్చే ప్రజలు అధైర్య పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ప్రాచుర్యం పొందిన ఆహార పదార్థాలు ప్రదర్శన, విక్రయాల కోసం 100 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. సూర్యలంక బీచ్‌ను విద్యుత్ వెలుగులతో నింపాలన్నారు. పర్యాటకుల కోసం 200 డ్రెస్ చేంజింగ్ రూమ్స్, 350 మరుగుదొడ్లు, బాతింగ్ షవర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిన నేపథ్యంలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మూడు రోజుల వేడుకలకు లక్షలాది మంది ప్రజలు వస్తున్నందున పారిశుధ్య కార్యక్రమాలు భారీగా చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసేలా అవగాహన కల్పించాలన్నారు. బీచ్ వాలీబాల్, కబాడీ, కో కో, బాక్సింగ్ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులు హాజరవుతారని, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కాల్ సెంటర్, పోలీస్ పెట్రోలింగ్ ఉండేలా చూడాలన్నారు. బీచ్ ఫెస్టివల్ ను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ చెప్పారు. వేడుకల నోడల్ ఆఫీసర్ గా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి వ్యవహరిస్తారన్నారు. వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు, విధుల కేటాయింపులను వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.